రుణమాఫీ కాని రైతులు ఏవోలను సంప్రదించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి: కొత్తపల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఆగస్టు 3 : అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించకుంటే వెంటనే వ్యవసాయాధికారులను సంప్రదించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం మండలంలోని విశ్వనాథకాలనీ, కొప్పూరు, కొత్తపల్లి, భీమదేవరపల్లి, గట్లనర్సింగాపూర్ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు చిట్టంపల్లి అయిలయ్య, చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పొన్నం పరామర్శ

ఎల్కతుర్తి : ఎల్కతుర్తితో పాటు కేశవాపూర్, తిమ్మాపూర్, దండేపల్లి, జీల్గుల, జగన్నాథపూర్ తదితర గ్రామాల్లో పలువురు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. వీరి కుటుంబసభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్ రావు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి ఉన్నారు.

నిట్‌లో పీహెచ్‌డీపై వర్క్‌షాప్

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : నిట్‌లో అధ్యాపకుల కోసం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఎఫెక్టివ్ పీహెచ్‌డీ పర్యవేక్షణపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఐఐటీ ఖరగ్‌పూర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పార్థ ప్రతిమ్ చక్రబర్తి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ శాంతను భట్టాచార్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. పరిశోధక వర్గానికి పీహెచ్‌డీ విద్యార్థుల నాణ్యత చాలా ముఖ్యమైనదని, ఈ వర్క్‌షాప్‌లో కొంతమంది సీనియర్ పరిశోధకుల అనుభవాలను పంచుకునేందుకు వీలు కల్పించిందన్నారు. ప్రొఫెసర్ పార్థ ప్రతిమ్ చక్రబర్తి పీహెచ్‌డీ పర్యవేక్షణ గురించి తన అనుభవాలను పంచుకున్నారు. అనంతరం శాంతను భట్టాచార్య తన అనుభవాలను పంచుకుంటూ నాణ్యమైన రీసెర్చ్ స్కాలర్లను తయారు చేయడంపై మాట్లాడారు. వర్క్‌షాప్‌ను మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ వీఆర్‌కే రాజు, సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ వెంకయ్య సమన్వయం చేశారు.

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి

దామెర, ఆగస్టు 3 : మండలంలోని దుర్గంపేట, దామెర గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన పత్తి గంగరాములు, వర్కూటి చేరాలు చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దామెరలో అనారోగ్యంతో బాధపడుతున్న కళాకారుడు హింగె అరవింద్‌ను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీలు పోలం కృపాకర్‌రెడ్డి, జాకీర్‌అలీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము, నాయకులు వేల్పుల ప్రసాద్, దామెరుప్పుల శంకర్, రాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరులో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు/పరకాల, ఆగస్టు 3: పేదల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరులోని రైతు వేదికలో ఆత్మకూరు, దామెర మండలానికి చెందిన 66 మందికి రూ.20.31 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఏడుగురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీపీలు బీరం సునంద-సుధాకర్‌రెడ్డి, గోపు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండలాధ్యక్షుడు కమలాపురం రమేశ్, పాల్గొన్నారు. కాగా, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ లేని నాయకులను స్టేజీపైకి ఎలా పిలుచి తనను ఎందుకు పిలువలేదని మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మండలాధ్యక్షుడు కమలాపురం రమేశ్‌ను నిలదీశాడు. అలాగే పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రేవూరి పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి స్థలం పరిశీలన

న్యూశాయంపేట, ఆగస్టు 3 : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ, జిల్లా సంక్షేమ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహించడానికి ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఒక ఎకరం భూమిని జిల్లా కలెక్టర్ కేటాయించారు. ఈ భూమిని శనివారం సొసైటీ చైర్మన్ విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర, జిల్లా పాలకమండలి సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, మాగంటి శేషుమాదవ్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీకాంతరెడ్డి సందర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెథ్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

HOUSE FOR SALE
★HNK భీమారం మధురనగర్ Road No.3, 160 చ.గలు, W/F, 2 BHK, ఎల్లమ్మ కాలనీ Single Bed Room, 1st Floor 2 BHK. శ్రీ మంజునాథ డెవలపర్స్, సెల్: 9182693193.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నిబంధనలకు పాతర

- అనుమతులు ఓ చోట.. నిర్వహించేది మరో చోట
- మూసివేయాలన్న రిజిస్ట్రార్ ఆదేశాలు బేఖాతర్
- దర్జాగా నిర్వహిస్తున్న డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు

హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ఓ అపార్ట్‌మెంట్‌లో ఇంటర్‌తో పాటు డిగ్రీ కాలేజీ బోర్డు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : నగరంలో విచ్చలవిడిగా పెద్దసంఖ్యలో ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా డిగ్రీ కాలేజీలు నిర్వహిస్తున్నా యూనివర్సిటీ అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో నిబంధనలు ఉల్లంఘించిన డిగ్రీ కాలేజీల అనుమతులను రాష్ట్ర ఉన్నత విద్యామండలి రద్దు చేసింది. కొన్నింటికి విశ్వవిద్యాలయాల అఫ్లియేషన్ లేకపోవడం, మరికొన్నింటిలో ప్రవేశాలు లేకుండానే నిర్వహించడం, ఇంకొన్నింటిలో ప్రవేశాలు 25 శాతం దాటలేదనే కారణాలతో వాటికి నోటీసులు జారీ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని అవసరం లేనిచోట కూడా కాలేజీలను ఏర్పాటు చేశారని, కనీస వసతులు, అర్హులైన అధ్యాపకులు లేరని ఉన్నత విద్యామండలికి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు.

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 400కు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఇందులో 300పైగా ప్రైవేట్ కాలేజీలున్నాయి. మామూళ్లు ఇస్తేనే పర్మిషన్లు.. మామూళ్ల మత్తులో వర్సిటీ అధికారులు.. ఇచ్చిన వారికి ఒక న్యాయం.. ఇవ్వని వారికి ఇంకో న్యాయం..? అపార్ట్‌మెంట్‌లో కాలేజీ.. ఇలా నగరంలోని పలు ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో మౌలిక వసతులు లేకపోయినప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యాజీసీ నిబంధనల మేరకు కాలేజీ ఆవరణ, వసతులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. అయితే ఇందుకు విరుద్ధంగా వర్సిటీ అధికారులు మాముళ్లు పుచ్చుకొని అనుమతులు ఇస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి..

నిబంధనలకు విరుద్ధంగా..

అంబేద్కర్ జంక్షన్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అవినాశ్ పేరిట భద్రుక కామర్స్ డిగ్రీ కాలేజీని నిర్వహిస్తున్నారు. ఒకే భవనంలో రెండు కాలేజీలు నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి మూసివేయాలని ఆదేశించినా అనుమతుల కోసం యాజమాన్యం తిరుగుతుండడం విశేషం. నగరంలోని పలు డిగ్రీ కాలేజీలకు కనీసం బిల్డింగ్ కూడా సరిగ్గా లేకపోవడంతో పాటు కాంప్లెక్సులు, అపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్నారు. వీటికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని విద్యార్థి సంఘాల నాయకులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే ఫైన్..

నిబంధనలు పాటించని డిగ్రీ కాలేజీలకు ఫైన్ వేస్తున్నాం. భద్రుక కామర్స్ డిగ్రీ కాలేజీని అవినాశ్ కొన్నారు. ఇంకా పేరు మార్చలేదు. అనుమతులు ఇవ్వలేదు. యూనివర్సిటీకి తెలియకుండా నిర్వహించడం వల్ల రూ.2 లక్షల ఫైన్ కూడా వేశాం. భద్రుక డిగ్రీ కాలేజీలో ఈ సంవత్సరం అడ్మిషన్లు రద్దు చేశాం.
– కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి

జాబ్ క్యాలెండర్‌లో కొత్త ఉద్యోగ ప్రకటనలేవి?

బీఆర్ఎస్ నేత చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేస్తామని చెప్పి, 8 నెలలు గడిచాక విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో కొత్తగా ఒక్క ఉద్యోగ ప్రకటన ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులను ఏమార్చిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన 34 వేల జాబ్ నోటిఫికేషన్లను జాబ్ క్యాలెండర్‌లో ప్రవేశపెట్టడాన్ని నిరుద్యోగ యువత తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పోస్టుల సంఖ్య పెంచాలని 6 మాసాలుగా నిరుద్యోగులు ఆందోళనలు చేస్తుంటే పోలీసులతో ఉద్యమాన్ని అణచడం కాంగ్రెస్ ప్రభుత్వ దాష్టీకానికి నిదర్శనమన్నారు.

'శరీరదానం గొప్ప విషయం'

బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : చనిపోయిన తర్వాత మట్టిలో కలిసిపోయే మానవ శరీరాన్ని వైద్య విద్యార్థుల ప్రయోజనార్థం దానం చేయడం గొప్పవిషయమని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. ఇండియన్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా తెలంగాణ నేత్ర, అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు మల్లారెడ్డి నేతృత్వంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అవగాహన బ్యానర్ ఆవిష్కరించి మాట్లాడారు. తొలుత అసోసియేషన్ సభ్యులు వరంగల్ జిల్లాలో మొదటిసారిగా మరణానంతరం తన శరీరాన్ని దానం చేసిన ప్రజాకవి కాళోజీ విగ్రహం ఎదుట అవయవదాన విశిష్టతను ప్రజలకు వివరించి ప్లకార్డులు ప్రదర్శించారు. ఇప్పటి వరకు 300 నేత్ర దానాలు, 122 పార్థివదేహాలను వివిధ వైద్య కాలేజీలకు దానం చేసినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు యాదవ్ తెలిపారు. పెండ్లి ఉపేందర్‌రెడ్డి, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, పద్మ, కేదారి, కృష్ణమూర్తి, సంపత్, శ్రీలత, నరసింహరాములు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫయర్ వితరణ

వాటర్ ప్యూరిఫయర్‌ను అందజేస్తున్న సాంబశివరావు కుటుంబ సభ్యులు

శాయంపేట, ఆగస్టు 3 : శాయంపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడి జ్ఞాపకార్థం అతడి కుటుంబ సభ్యులు వాటర్ ప్యూరిఫయర్‌ను శనివారం పాఠశాలకు అందజేశారు. దేవులపల్లి సాంబశివరావు ఈ పాఠశాలలో 1952-58 వరకు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. కుటుంబ సభ్యులు ఆయన శత జయంతిని పాఠశాలలో నిర్వహించి రూ.30 వేల విలువైన వాటర్ ప్యూరిఫయర్‌ను బిగించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.8వేల విలువైన కరెంటు ఎర్త్ ఫిట్టింగ్ చేయించారు. సాంబశివరావు పెద్ద కొడుకు శివప్రసాద్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రాజు, లతారెడ్డి, పాఠశాలల చైర్మన్ తుమ్మ లావణ్య, మామిడి తిరుపతమ్మ, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ వలుపదాసు వెంకటరమణ పాల్గొన్నారు.

'కాలేజీలకు గుర్తింపు ఉంటేనే చేరాలి'

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : విద్యార్థులు కాలేజీలో చేరేముందు ఆ కాలేజీలకు గుర్తింపు ఉందా లేదా అని తెలుసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి గోపాల్ కోరారు. అకాడమిక్, కోచింగ్ సెంటర్లకు ఇంటర్‌బోర్డుకు అనుమతులు ఇవ్వదన్నారు. ఇంటర్ బోర్డు అనుమతి ఉన్న కాలేజీల లిస్టు www.acadtgbie.cgg.gov.in www.tgbie.cgg.gov.in అందుబాటులో ఉంటుందన్నారు. ఈ నెల 20న ఇంటర్ అడ్మిషన్లకు చివరి తేదీ అని, సరైన కాలేజీ ఎంపిక చేసుకుని చేరాలని సూచించారు.

'ప్రోగ్రెస్'లో బ్లూ డే సెలబ్రేషన్స్

బ్లూ డే సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : రెడ్డి కాలనీలోని ప్రోగ్రెస్ స్కూల్‌లో బ్లూ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. నీలం రంగును గుర్తు చేస్తూ, భాగోద్వేగానికి ఈ రంగు చిహ్నమని, నమ్మకం, ప్రేమ, సానుభూతితో కూడిన విషదీకరణను కలిగి ఉంటుందని ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎరుపు, ఆకుపచ్చ రంగు కలిస్తే వచ్చేదే నీలి వర్ణమన్నారు. ప్రీప్రైమరీ విద్యార్థులందరూ నీలం రంగు దుస్తులతో సందడి చేశారు. డైరెక్టర్ మల్లాడి ఆశీస్సురెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జి ప్రశాంతి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

ఐనవోలు, ఆగస్టు 3: మండలంలోని లింగమోరిగూడెం గ్రామానికి చెందిన వలిశెట్టి రాజు జూలై 24న అనారోగ్యంతో మృతి చెందాడు. ఐనవోలు జడ్పీ పాఠశాలలో అతడితో చదువుకున్న పదో తరగతి(2003-04) విద్యార్థులు రాజు కుటుంబాన్ని పరామర్శించి, రూ.40 వేల ఆర్థికసాయం అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, రమేశ్, శ్రీనివాస్, రాజేశ్, రవి, శ్రీనివాస్, రాజు, సాగర్, రమేశ్, సంతోష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

దామెర, ఆగస్టు 3 : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాంపల్లి బాలరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈజీఎస్‌లో జరిగిన పనులపై ఆరా తీశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించేలా సిబ్బంది చూడాలన్నారు. అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. అనంతరం కార్యాలయ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. సీనియర్ అసిస్టెంట్ విష్ణు, శ్రీనివాస్, ఏపీవో శారద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఎండిన చెట్టు

రహదారిలో ఎండిన చెట్టుపై ప్రమాదకరంగా ఉన్న కొమ్మ

శాయంపేట, ఆగస్టు 3 : అప్పయ్యపల్లి నుంచి కటాక్షపూర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ఎండిన చెట్టు ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు ఇదే దారి గుండా వెళ్తాయి. ఎండిపోయిన చెట్టు కొమ్మలు విరిగి పడుతున్నాయని, ప్రమాదం జరగొచ్చని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ఎండిన చెట్టును కూడా తొలగించాలని కోరుతున్నారు.

ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న సీపీ

ఏసీపీ కార్యాలయంలో తనిఖీ

సుబేదారి, ఆగస్టు 3 : పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా హనుమకొండ ఏసీపీ కార్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. కేసుల ధర్యాప్తు, పురోగతి, నేరస్తుల అరెస్టు, పోలీసు స్టేషన్ల అధికారులు, సిబ్బంది పనితీరును ఏసీపీ దేవేందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ఉన్నారు.

పోక్సో కేసు నమోదు

నయీంనగర్, ఆగస్టు 3 : కేయూ పోలీసు స్టేషన్ పరిధిలో వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. ఎస్సై రవీందర్ కథనం ప్రకారం.. పెగడపల్లి డబ్బాలు సుందరయ్యనగర్ కాలనీకి చెందిన పూజారి సందీప్ వారి పక్క ఇంట్లోకి వెళ్లి అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించాడు. అమ్మాయి తల్లి ఫిర్యాదు మేరకు అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

హసన్‌పర్తి, ఆగస్టు 3 : టీఎన్జీవోస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. భీమారంలోని డీవీఆర్ గార్డెన్‌లో శనివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్, కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

దామెర, ఆగస్టు 3 : మండల కేంద్రంలో పారిశుధ్య పనులను పరకాల డివిజనల్ పంచాయతీ అధికారి షరీఫొద్దీన్ శనివారం పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టిసారించాలన్నారు. అనంతరం పంచాయతీ రికార్డులు, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్యేకాధికారి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి మనోహర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి పాల్గొన్నారు.

రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

కాజీపేట, ఆగస్టు 3 : కాజీపేట రైల్వే స్టేషన్ ఏరియాలో బస్టాండ్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ (ఏకే) జైన్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో శనివారం జీఎంను కలిసి పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కాజీపేటలో షాపింగ్ కాంప్లెక్సులను నిర్మిస్తే రైల్వేకు ఆదాయం పెరుగుతుందని, బోడగుట్టకు పుట్‌ఓవర్ బ్రిడ్జి, స్టేషన్‌లో అదనపు రైల్వే ప్లాట్‌ఫారాలు నిర్మించాలని కోరారు.

ఎంపికలో పాల్గొన్న అథ్లెట్లు

జేఎన్ఎస్‌లో అథ్లెటిక్స్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : హనుమకొండలోని జేఎన్ఎస్‌లో అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. సుమారు 250 మంది అథ్లెట్లు పాల్గొనగా 15 మందిని ఈ నెల 7న రంగారెడ్డి సరూర్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు, 10 మంది అథ్లెట్లను 10న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు కార్యదర్శి సారంగపాణి తెలిపారు. కోచ్‌లు శ్రీమన్నారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 3 : జిల్లాల్లో పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. జిల్లాలో ధరణి ద్వారా మొత్తం 38,261 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటివరకు 19,649 దరఖాస్తులను ఆమోదించామని, 14,187 దరఖాస్తులను తిరస్కరించామని, ప్రస్తుతం 5,314 పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వ భూములు, భవనాలు వివరాల పూర్తి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మేయర్

'స్వచ్ఛదనం-పచ్చదనం'పై సమీక్ష

వరంగల్, ఆగస్టు 3 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని కార్పొరేటర్లు, అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఐదురోజుల కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గ్రేటర్ పరిధి 66 డివిజన్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, హార్టికల్చర్ ఆఫీసర్ రమేశ్, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, ప్రసన్నరాణి, పన్నుల అధికారి శ్రీనివాస్, మెప్మా టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

వాహనాల పన్నులు చెల్లించాలి

వరంగల్, ఆగస్టు 3 : రవాణా వాహనాల త్రైమాసిక పన్ను వెంటనే చెల్లించాలని జిల్లా ఉప రవాణా కమిషన